ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXVI/67/2025**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 23.08.2025 (శనివారం) నుండి 27.08.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు మరియు అనేక చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 24 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

మొదటి రోజు: **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

రెండవ రోజు: **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

ముడవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

నాల్గవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

ఐదోవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా పొలం నుండి తీసివేయాలి.
- ఆరుతడి పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత ప్రతీ 2 మీటర్లకు ఒక గొడ్డు చాలు వేసుకోవాలి.
- నీటి ముంపుకు గురైన వర్షాధార పంటలలో వర్షాలు ఆగిన తరువాత వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఆరుతడి పంటలలో ఇనుప దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు పోలంనుండి మురుగు నీటిని తీసివేసి, వర్షాలు తగ్గిన తరువాత 10 గ్రా అన్నబేధి తో పాటు 1గ్రా. నిమ్మ ఉప్పు మిశ్రమాన్ని లీటరు నీతికిలో కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు వర్షం తగ్గిన తరువాత పిచికారి చేయాలి.

**వరి**

- ప్రస్తుతం వరి పంట నారుమాడి నుండి దుబ్బుచేసే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురి అయిన నారు మడులు మరియు వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలి
- వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్దతిలో సిఫార్సు చేసిన నేరు మరియు కలుపు యాజమాన్య పద్దతులు ఉపయోగించుకొని స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాలను విత్తుకోవటానికి అనుకూలం.
- నీటి ముంపుకు గురైన వరి పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం. ఈ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.
- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలంగట్లను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- పొలం నుండి మురుగు నీటిని త్వరగా తీసివేసి వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. వర్షాలు ఆగిన తరువాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేల 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం . నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. ప్లాంటామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి.

- అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఏపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు మొక్కజొన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోయాలి.

**కంది**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కొమ్మలు ఏర్పడే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురైన పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం పంట శాకీయ దశ నుండి పూత మరియు పిండ అభివృద్ధి దశలో ఉన్నది
- అధిక వర్షాల వలన పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచచో, వర్షాలు నిలిచిన తరువాత 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో అంత్రాక్నోస్ ఆకుమచ్చ మరియు కాయ తెగుళ్ళ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 2.5గ్రా. టెబుకొనజోల్ + సల్ఫర్ లేదా 1.5గ్రా. పైరక్లోస్ట్రోబిన్ + ఇపక్సికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మందును పోయాలి.

**వేరుశనగ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమడులలో నారు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి